# ప్రణాళికలు: విజయాలు, అపజయాలు

1. _____ సంవత్సరంలో భారత ప్రణాళిక వ్యవస్థ ప్రారంభమైంది.
2. పేదరిక నిర్మూలన (గరీబీ హటావో) పథకం _____కాలంలో ప్రముఖంగా ఉంది.
3. ప్రస్తుతం మనం _____ పంచవర్ష ప్రణాళికలో ఉన్నాం.
4. _____ లో తగ్గింపును సాధించకపోవడం భారత ప్రణాళికల ప్రధాన లోపం.
5. _____ ప్రణాళికలో జనాభా నియంత్రణ అనేది ఒక ప్రధాన లక్ష్యం.
6. నూతన పారిశ్రామిక విధానాన్ని _____ సంవత్సరంలో ప్రకటించారు.
7. ప్రణాళిక సంఘం ప్రస్తుత డిప్యూటీ చైర్మన్ _____.
8. 'భారీ పరిశ్రమల వ్యూహం' ప్రధాన ఉద్దేశంగా ఉన్న ప్రణాళిక _____.
9. _____ సాధించాలి అనేది మూడో పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం.
10. భారత ప్రణాళిక సంఘాన్ని _____ సంవత్సరం లో ఏర్పాటు చేశారు.
11. భారత ప్రణాళిక సంఘం చైర్మన్ _____.
12. వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చిన ప్రణాళిక _____.
13. _____ ప్రణాళికను రెండుసార్లు ప్రవేశ పెట్టారు.
14. 11వ పంచవర్ష ప్రణాళిక కాలం _____.
15. రాజ్యాంగంలోని ప్రభుత్వ విధానాలను సూచించే __లో సామాజిక ఆర్థిక విధానాన్ని నిర్వచించారు.
16. భారత ప్రణాళికల ప్రధాన లక్ష్యం _____.
17. దేశంలో _____ అసంపూర్తిగా అమలు చేయడం వల్ల ప్రణాళికల లక్ష్యాలు నెరవేరలేదు.
18. ప్రణాళికా ప్రారంభ కాలం నుంచి ఇప్పటి వరకు _____ రంగానికి ప్రాధాన్యతనిస్తున్నారు.

### జవాబులు

1. 1951; 2. 4వ పంచవర్ష ప్రణాళిక; 3. 11వ; 4. ఆదా య అసమానతల; 5. 8వ పంచవర్ష; 6. 1991; 7. మాంటెక్ సింగ్ అహ్లూవాలియా; 8. 2వ పంచవర్ష ప్రణాళిక; 9. స్వయం సమృద్ధి; 10. 1950; 11. ప్రధా నమంత్రి; 12. మొదటి పంచవర్ష ప్రణాళిక; 13. 6వ పంచవర్ష ప్రణాళిక; 14. 2007-12; 15. ఆదేశిక సూత్రాల; 16. సమ సమాజ స్థాపన; 17. భూ సంస్కరణలు; 18. వ్యవసాయ.

# భారత ఆర్థిక వ్యవస్థ నిర్మాణం

1. సక్రమ నీటి నిర్వహణ పద్ధతులు _____ తో ముడిపడి ఉన్నాయి.
2. వ్యవసాయం, చేపలు పట్టడం, తోటల పెంపకం _____ రంగంలో భాగం
3. 35 లక్షల రూపాయలకు మించని మూలధన పెట్టుబడి ఉన్న సంస్థలు _____ లో భాగంగా ఉంటాయి.
4. అన్ని పరిశ్రమలకు, వ్యవసాయ రంగానికి అత్యావశ్యక ఉత్పాదకాలను _____ సమకూ రుస్తాయి.
5. _____ పరిశ్రమలు యంత్రాలు, సామగ్రిని సప్లయ్ చేస్తాయి.
6. నిర్మాణం, తయారీ పరిశ్రమలు _____రంగంలో ఉంటాయి.
7. _____ కాలంలో పారిశ్రామిక మాంద్యం వేగ క్షీణతలను గమనించవచ్చు.
8. భారతదేశంలో _____ కేంద్రబ్యాంక్‌గా ద్రవ్యాధిపత్యాన్ని కలిగి ఉంది.
9. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు _____ నిబంధనలకు లోబడి ఉన్నాయి.
10. బ్యాంకింగ్, వాణిజ్యం, ప్రసార సాధనాలు _____ రంగంలో ఉపాధి కల్పిస్తాయి.
11. దేశంలో ద్రవ్య సరఫరా, క్రెడిట్‌లు _____ ఆధీనంలో ఉంటాయి.
12. భారతదేశంలో సగటు కమత పరిమాణం _____
13. మనదేశంలో ద్వితీయ, తృతీయ రంగాల కంటే _____రంగంలో ఉపాధి పొందుతున్న ప్రజల సంఖ్య ఎక్కువగా ఉంది.
14. అభివృద్ధి చెందిన దేశాల్లో _____ వల్ల వచ్చే జాతీయాదాయం చాలా తక్కువ.
15. ప్రస్తుతం మన దేశంలో సుమారు _____ శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారు.
16. జమిందారీ, మహల్వారీ, రైత్వారీ వ్యవస్థలను రద్దు చేయడం ద్వారా భూ యాజమాన్య హక్కును _____ లకు కల్పించారు.
17. సాంకేతిక వ్యవసాయ పద్ధతుల ద్వారా _____ పంట ఉత్పత్తి బాగా పెరిగింది.
18. ఒక సంస్థలో వాటాదారు నియతిని _____ అంటారు.
19. FERA అంటే _____.
20. FERA(1970) ప్రకారం _____ శాతంపైగా ఈక్విటీ విదేశీయులకు చెందితే ఆ సంస్థ విదేశీ రంగ సంస్థ.
21. _____ పరిశ్రమలు ఉత్పత్తి ప్రక్రియలో ఉపయో గించే వస్తువులను తయారు చేస్తాయి.
22. గడియారాలు, సైకిళ్లు, టీవీ వంటి వస్తువులను తయారు చేసే పరిశ్రమలను _____పరిశ్రమలు అంటారు.
23. ఆర్థిక వ్యవస్థకు ప్రథమ, ద్వితీయ రంగాలు పుష్టి చేకూరిస్తే _____ రంగం నవీకరణను సూచిస్తుంది.

24. 1994 టెలికం విధానం _____ పెట్టుబడికి ప్రోత్సాహమిచ్చింది.

25. ఆర్థిక వ్యవస్థలో మూడు రకాలైన వృత్తి రంగాలున్నాయి. అవి: _____ రంగాలు.

26. మనదేశంలో వరి దిగుబడి హెక్టారుకు _____ క్వింటాళ్లయితే, ఉత్తర కొరియాలో 75 క్వింటాళ్లు.

**జవాబులు**

1. హరిత విప్లవం; 2. ప్రాథమిక; 3. చిన్నతరహా పరిశ్రమలు; 4. మౌలిక పరిశ్రమలు; 5. ఉత్పాదక వస్తు; 6. ద్వితీయ; 7. 1960–70; 8. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా; 9. ఆర్‌బీఐ యాక్ట్; 10. తృతీయ; 11. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా; 12.1.68 హెక్టార్లు; 13. ప్రాథమిక; 14. వ్యవసాయం; 15. 58; 16. కౌలుదారు; 17.గోధుమ; 18. ఈక్విటీ; 19. విదేశీ మారక క్రమబద్ధీకరణ చట్టం; 20. 40; 21. మధ్య తరహా వస్తువుల; 22. వినియోగదారుల వస్తువుల; 23. సేవా; 24. ప్రైవేట్; 25. ప్రథమ (వ్యవసాయం), ద్వితీయ(పారిశ్రామిక), తృతీయ (సేవా); 26. 17.5

# భారతదేశ ఆర్థిక వ్యవస్థలో సమస్యలు

1. తలసరి స్థూల జాతీయోత్పత్తిని _____ సూచికగా ఉపయోగిస్తారు.
2. 1986లో ఐక్యరాజ్య సమితి _____డాలర్ల కంటే తక్కువ జాతీయ తలసరి ఆదాయం ఉన్న 144 దేశాలను నిమ్న ఆదాయ దేశాలుగా గుర్తించింది.
3. 1997 ప్రపంచాభివృద్ధి నివేదిక 1995 నాటికి తలసరి స్థూల జాతీయోత్పత్తి _____కు తక్కువగా ఉన్న దేశాలను నిమ్న ఆదాయ దేశాలుగా వర్గీకరించింది.
4. 1995లో భారతదేశ తలసరి ఆదాయం _____
5. పేదరికం __ప్రాంతాల్లో కంటే___ ప్రాంతాల్లో ఎక్కువ.
6. వాడుకలో ఉన్న వేతనాలను ఉద్యోగం లభించని స్థితిని _____ నిరుద్యోగం అంటారు.
7. _____నిరుద్యోగంలో ఉపాంత ఉత్పాదకత శూన్యం లేదా రుణాత్మకం.
8. తెలంగాణ, రాయలసీమలకు ప్రాంతీయ ప్రణాళికలను _____ లో అమలు చేశారు.
9. నిర్మాణ సంబంధ ద్రవ్యోల్బణం _____ లో విజృభించి ఉంది.
10. ప్రస్తుతం 'అందరికీ ఆరోగ్యం' అనే పథకం (వ్యూహం)_____గా మారింది.
11. గృహ అవసరాలను తీర్చడం కోసం ప్రస్తుతం అమల్లో ఉన్న పథకం _____.
12. IRDP అంటే _____.
13. జాతీయాదాయంలోని పెరుగుదల ప్రజల _____ పెంచుతుంది.
14. భారతదేశంలో జీవన పరిమాణం పుట్టుక వద్ద _____సంవత్సరాలు (1993 HDR ప్రకారం)
15. _____ దేశ కరెన్సీని 'డాలర్'గా పిలుస్తారు.
16. ఒకదేశం అభివృద్ధి చెందిన దేశమా? కాదా? అని తెలుసుకోవడానికి ఉపయోగించే ప్రమాణాల్లో ముఖ్యమైంది _____ .
17. NREP అంటే _____.
18. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాల్లో ఎక్కువగా ఉండే నిరుద్యోగ స్థితి _____
19. భారత జాతీయ నమూనా సర్వే ప్రకారం వారానికి _____ గంటల కంటే తక్కువ పనిచేసే వారిని అల్ప ఉపాధి ఉన్న వారిగా గుర్తించారు.
20. _____ పంచవర్ష ప్రణాళికలో 'సమతౌల్య ప్రాంతీ య అభివృద్ధి' అనే విధానాన్ని అవలంబించారు.
21. ఆర్థికాభివృద్ధి సూచిక ప్రకారం మన దేశంలో _____ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది.
22. భారతదేశానికి _____ ద్రవ్యోల్బణం వర్తిస్తుంది.
23. భారీ, మధ్య,చిన్న తరహా ప్రాజెక్టుల మధ్య దూరాన్ని తగ్గించడానికి _____ పథకాన్ని ప్రవేశ పెట్టారు.
24. RLEGP అంటే _____

**జవాబులు**

1. సాపేక్ష ఆర్థికాభివృద్ధికి; 2. 350; 3. 765 డాలర్ల; 4. 340 డాలర్లు; 5. పట్టణ, గ్రామీణ; 6. అనిచ్ఛాపూర్వక; 7. ప్రచ్ఛన్న; 8. 1970; 9. లాటిన్ అమెరికా; 10. అట్టడుగు వర్గాల వారికి ఆరోగ్యం; 11. ఇందిరా ఆవాస్ యోజన;12.Integrated Rural Developme -nt Programme; 13. జీవన ప్రమాణాల; 14. 60.8,15. అమెరికా; 16. దేశ తలసరి జాతీయాదాయం; 17. జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం; 18. స్వచ్ఛంద నిరు ద్యోగం; 19. 14; 20. 3వ; 21. పంజాబ్, 22. డిమాం డ్పుల్,;23. కమాండ్ ఏరియా అభివృద్ధి (CAD); 24. గ్రామీణ కార్మిక ఉపాధి కల్పన కార్యక్రమం.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ లక్షణాలు

1. హస్తకళలు, చేనేత వస్త్రాలు, ఇళ్లలో ఉత్పత్తి కార్యక్రమాలు ఆర్థిక వ్యవస్థ _____ రంగంలో భాగాలు.
2. జూన్, సెప్టెంబర్ మధ్య వచ్చే _____ రుతుపవనాలే వ్యవసాయానికి అవసరమైన వర్షపాతాన్ని అందిస్తున్నాయి.
3. _____ వ్యవస్థలో భూమి, ప్రభుత్వానికి పన్ను కట్టే కుటుంబాల ఒక చిన్న సమూహం యాజమాన్యంలో ఉంటుంది.
4. సంపద, ఆస్తుల నుంచి వచ్చే ఆదాయాన్ని _____ అంటారు.
5. ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే సంస్థలను _____అంటారు.
6. _____ వ్యవస్థలో సప్లయ్, డిమాండ్ శక్తులు ధరల స్థాయిని నిర్ణయిస్తాయి.
7. జమిందారీ వ్యవస్థ రూపకర్త _____.
8. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ గల ఒక దేశం _____.
9. దేశ ఆదాయ పంపిణీలోని అసమానతలను _____సహాయంతో కొలుస్తారు.
10. దేశంలో ఆదాయ అసమానతలు లేనట్లయితే లారెం జ్ వక్రరేఖ,_____ఒకే రకంగా ఉంటాయి.
11. ఎలక్ట్రానిక్ వస్తువులు _____ రంగానికి చెందినవి.
12. భారత ఆర్థిక వ్యవస్థ _____ఆర్థిక వ్యవస్థ.
13. ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థలు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్నట్లయితే ఆ వ్యవస్థను _____అని పిలుస్తారు.
14. శ్రమ, పని ద్వారా పొందిన ఆదాయాన్ని _____ ఆదాయం అంటారు.
15. తూర్పు ఇండియా కంపెనీ _____సంవత్సరంలో రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకుంది.
16. వస్తువుల ఉత్పత్తి, వ్యవసాయం, పశుపాలన, రవాణాలతోపాటు అనేక విషయాల్లో _____ విప్లవం తీవ్ర మార్పులను తీసుకొచ్చింది.
17. భారతదేశ పరిశ్రమలు _____లో పారిశ్రామికంగా తయారైన వస్తువుల దిగుమతితో తీవ్రపోటీ ఎదుర్కొన్నాయి.
18. మన జాతీయ అక్షరాస్యత శాతం (2001) _____.
19. భారతదేశంలో గోధుమ, జొన్న, మొక్కజొన్న, పప్పుధాన్యాలు _____ కాలంలో పండుతాయి.
20. 2001 జనాభా లెక్కల ప్రకారం సుమారు _____ శాతం మంది ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారు.
21. _____ఆర్థిక వ్యవస్థలో వస్తువుల ఉత్పత్తి , సరఫ రా సేవలను ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వహిస్తాయి.
22. _____ పద్ధతిలో భూమి వేర్వేరు వ్యక్తులకు చెంది ఉంటుంది.
23. _____ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణం కేంద్రీకృత ప్రణాళిక కలిగి ఉండటం.

24. వ్యవస్థీకృత రంగానికి చెందినవి _____.

25. అవ్యవస్థీకృత రంగానికి చెందినవి _____.

**జవాబులు**

1. అవ్యవస్థీకృత; 2. నైరుతి; 3. మహల్వారీ; 4. అసంపాదిత; 5. ప్రభుత్వరంగ సంస్థలు; 6. పెట్టుబడిదారీ ఆర్థిక; 7. లార్డ్ కార్న్‌వాలీస్; 8. చైనా;, 9. లారెంజ్ వక్రరేఖ; 10. సమాన ఆదాయ పంపిణీ; 11. వ్యవస్థీకృత; 12. ఉమ్మడి; 13. పెట్టుబడిదారీ వ్యవస్థ; 14. సంపాదిత; 15. 1757; 16. పారిశ్రామిక; 17. బ్రిటన్; 18. 65.38; 19. రబీ; 20. 72; 21. సామ్యవాద; 22. రైత్వారీ; 23. సామ్య వాద; 24. వాహనాలు, రసాయనాలు, యంత్ర పరిక రాలు, ఇంజనీరింగ్ వస్తువులు, వస్త్రాలు, టి.వి., కం ప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ మొద లైనవి; 25. చేనేత, ఖాదీ, బీడీల తయారీ, అగర్‌బత్తీల తయారీ, చేతి కాగితం తయారీ మొదలైనవి.